క్లుప్తంగా

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ద్రాక్షపండ్ల అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

గోపవరం : మండలంలోని వల్లెరవారిపల్లెలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భాద్రపద మాసం మూడవ శనివారం సందర్భంగా వేకువజాము నుంచి స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల దర్శనార్థం స్వామివారు ద్రాక్షపండ్లతో ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించుకున్నారు. ఆలయ పూజారి పెంచలయ్య స్వామి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీకాళహస్తి ట్రస్టుబోర్డు మెంబర్ మల్లికార్జునరెడ్డి స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

ప్రతి రైతుకు లబ్ధి



పత్తి పంటను పరిశీలిస్తున్న సంబటూరు ప్రసాద్ రెడ్డి

రాజుపాళెం : రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న రైతులందరికీ లబ్ధి చేకూరిందని రాష్ట్ర ఉద్యానశాఖ సలహాదారులు సంబటూరు ప్రసాద్ రెడ్డి తెలిపారు. రాజుపాళెంలో శనివారం ఏట శివరామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుద్దేటి రాజారాంరెడ్డి, రైతులతో కలిసి ఆయన పత్తిపంటను పరిశీలించారు. ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వర్షం వచ్చినప్పుడు పంటలు దెబ్బతిన్న వెంటనే పరిహారం అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పంట సాగులో నష్టాలు వాటిల్లినప్పుడు బీమా అందించామని చెప్పారు. ఏ రైతు ఏమేరకు లబ్ధి పొందాడో, విత్తనాలు, ఎరువులు ఏమేరకు అందుబాటులో ఉన్నాయని నోటీసు బోర్డులో ప్రకటించాలన్నారు.

గాంధీని స్ఫూర్తిగా తీసుకోవాలి



విద్యార్థినికి బహుమతి అందిస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు

ప్రొద్దుటూరు కల్చరల్ : విద్యార్థులు మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకోవాలని ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు సరస్వతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉషారాణి పేర్కొన్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని రెండో వార్డు మున్సిపల్ హైస్కూల్‌లో 7, 8, 9, 10 విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ కోశాధికారి అనురాధ, తనూజ, కళ్యాణి, సుజన, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బోధనేతర సిబ్బందిని నియమించాలి

కడప ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న గోరుముద్ద, అమ్మ ఒడి, విద్యా కానుక, నాడు- నేడు మొదలైన పనులను ఆన్‌లైన్ చేయుటకు ప్రభుత్వం బోధనేతర సిబ్బందిని నియమించాలని ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు జీవీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కడప ఎస్టీయూ భవన్‌లో హెచ్‌ఎం సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతన జోనల్‌స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటరమణ, శ్రీనివాసరావుతోపాటు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు జీవీ నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశానికి కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య, సత్యసాయి, అనంతపురం , చిత్తూరు, తిరుపతి జిల్లాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవీ నారాయణరెడ్డి మాట్లాడుతూ అందరూ సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో అమలు జరుపుతున్న హెచ్‌ఎంల ఇబ్బందులను గుర్తించాలన్నారు. హెచ్‌ఎం సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడారు.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్ : పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రతి ఒక్కరికీ వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక కోటవీధి బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రులను నాడు-నేడు కార్యక్రమం ద్వారా అభివృద్ధి, వైఎస్సార్ విలేజ్ హెల్త్‌క్లినిక్, అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకు వేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆర్.వి.సాయిక్రిష్ణ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ రాజేశ్వరి, వెంకటసుబ్బయ్య, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు బిజ్జం రమణ, అనిల్, శ్రీరాములు, వీరనారాయణరెడ్డి, మౌలాలి, కో ఆప్షన్ మెంబర్ రామచంద్రారెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ చంద్రహాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గోపవరంలో..

గోపవరం : మండలంలోని బేతాయపల్లె సచివాలయం వద్ద శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సుధ సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. అన్ని రకాల వ్యాధులతో పాటు కంటి పరీక్షలు కూడా



బద్వేలు అర్బన్ : వృద్ధురాలికి వైద్యపరీక్షలు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ



పోరుమామిళ్ల : వైద్యశిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి

ప్రత్యేకంగా నలుగురు డాక్టర్లు వైద్యసేవలు అందిస్తుండటంతో ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. కాగా వలంటీర్లు, ఏఎన్‌ఎంలు ప్రతి ఇంటికి వెళ్ళి ఆ కుటుంబంలో ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా అని తెలుసుకుని వారికి టోకెన్ అందజేసి వారికి శిబిరంలో ప్రత్యేక వైద్య సదుపాయం కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ మౌర్యభరద్వాజ్, బద్వేలు ఆర్డీఓ ఆకులవెంకటరమణ వైద్యశిబిరాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగరాజ, తహసీల్దారు దామోదర్‌రెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి, ఈఓపీఆర్డీ హసీనా, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, సచివాలయ కన్వీనర్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యం

పోరుమామిళ్ల : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలు ద్వారా దేశంలో మరో సువర్ణ అధ్యాయానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. శనివారం పుల్లివీడులో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా మెడికల్ క్యాంప్‌ను ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆకాంక్షతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఇంటివద్దకే వైద్య సిబ్బంది వచ్చి సేవలు అందిస్తారన్నారు. మెడికల్ క్యాంపులో వైద్యాధికారులు మేరీ ఎలీషా, వెంకటేశ్వర్లురెడ్డి, ప్రీతి, నిఖిల్, వెంకటసందీప్, వైద్య విద్యాధికారులు సాధు వెంకటేశ్వర్లు, సరస్వతి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నరసింహారెడ్డితో పాటు వైద్యసిబ్బంది పాల్గొన్నారు. పుల్లివీడు వైద్యశిబిరాన్ని ట్రైనీ కలెక్టర్ మౌర్యా భరద్వాజ్, ఆర్డీఓ ఆకుల వెంకటరమణ సందర్శించారు. జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్‌ఎంపీపీ-1 సియం బాషా, వైస్‌ఎంపీపీ-2 చెన్ను రాజశేఖర్, ఆప్కాస్ రాష్ట్రడైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ కల్లూరి రమణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ కె. రమణారెడ్డి, ఎంపీటీసీ ఇస్సాక్, సర్పంచ్ రఘునాధ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంపీడీఓ వరప్రసాద్, తహశీల్దారు గంగయ్య పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఆరోగ్యం పదిలం

అట్లూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో రాష్ట్ర ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవరెడ్డి, మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని కమలకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి వారికి అవసరమైన వైద్యం మందులు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మణ్యం వెంకటరెడ్డి, సచివాలయాల కన్వీనరు మల్లికార్జునరెడ్డి, అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టరు రొండా మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్‌లు చిట్టిబోయిన పెద్ద సుబ్బయ్య, చాట్ల వెంకటమ్మ, తహసీల్దారు వెంకటరమణమ్మ, ఎంపీడీఓ సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ ఆరోగ్యం

కాశినాయన : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం అందరిని ఆరోగ్యవంతులుగా చేసేందుకే అని బద్వేలు ఆర్డీఓ ఆకులవెంకటరమణ అన్నారు. శనివారం మండలంలోని కొండ్రాజుపల్లె రైతుభరోసా కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్డీఓ మాట్లాడుతూ గత 15 రోజుల నుండి ఏఎన్‌ఎం, వలంటీర్ ప్రతి గృహానికి వెళ్ళి ఆరోగ్యం బాగా లేని వారిని గుర్తించారన్నారు. శిబిరంలో 236 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి, ఎంపీడీఓ మైథిలి, తహసీల్దారు రామచంద్రుడు, ఈఓపీఆర్డీ ముజఫర్‌రహీమ్, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, వలంటీర్లు, స్థానిక సర్పంచ్ శారదాదేవి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష

కలసపాడు : పేదప్రజల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని బద్వేలు ఆర్డీఓ ఆకులవెంకటరమణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని చింతలపల్లె గ్రామ సచివాలయంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. శిబిరంలో 800 మందికి 18 రకాల రోగాలకు వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం కొంత మందిని కడపకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ సుదర్శన్, వావిళ్ళప్రభంజన్‌కుమార్, మండల సచివాలయాల కన్వీనర్ చిత్తారాజశేఖర్‌రెడ్డి, నారాయణయాదవ్, వావిళ్ళగురయ్య, ఎంపీడీఓ మహబూబ్‌బీ, తహసీల్దారు రవీంద్రారెడ్డి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి పెద్దపీట

బి.కోడూరు : ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. శనివారం మండలంలోని తంగేడుపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ దావీదు, సింగిల్‌విండో అధ్యక్షుడు ఓ.ప్రభాకర్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ఎంపీపీ కోడూరుచెన్నమ్మ, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైద్యులు పద్మావతి, విష్ణువర్ధన్‌రెడ్డిలు ప్రజలకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ప్రొద్దుటూరు : బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ హైమావతి తెలిపారు. స్థానిక రెండోవార్డు మున్సిపల్ హైస్కూల్‌లో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ నేటికి బాల్య వివాహాలు జరుగుతుండడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లతోపాటు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

- ఐసీడీఎస్ రూరల్ ప్రాజెక్టు పరిధిలోని కామనూరులో శనివారం బాల్య వివాహాలను నిర్మూలించాలని పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కళావతితోపాటు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.
- అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని దస్తగిరిపేట మెర్జ్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. సూపర్‌వైజర్ నాగేశ్వరి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. 18 ఏళ్లలోపు ఆడ పిల్లలకు వివాహం చేయొద్దన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌కే స్వాతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్యవివాహాలకు ముగింపు పలుకుదాం

గోపవరం : బడిబాట పడతాం – బాల్యవివాహాలకు ముగింపు పలుకుతాం అనే నినాదంతో మండలంలోని బ్రాహ్మణపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. బాల్యవివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం 18 ఏళ్ళలోపు ఆడపిల్లలకు, 21 ఏళ్ళలోపు మగపిల్లలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. బాల్యవివాహాలకు ప్రత్యక్షంగా గాని ప్రోత్సహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చినా 100, 1098కి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో పంచాయతీ కార్యదర్శి మోళ, మహిళా పోలీసు విష్ణుప్రియ, అంగన్వాడీ కార్యకర్తలు ప్రభావతి, రమాదేవి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో రూ.100 కోట్లతో అభివృద్ధి

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు మున్సిపాలిటీ ఏర్పడి వందేళ్ల చరిత్రలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు వేగంగా చేసిన ఘనత మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి ఆధ్వర్యంలోని పాలకమండలికే దక్కుతుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలోని సభాభవనంలో మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకమండలి పాలనలో జరిగిన అభివృద్ధిపై సీనియర్ కౌన్సిలర్ల అనుభవాలను కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లకు వివరించాలని 30వ వార్డు కౌన్సిలర్ పిట్టా బాలాజీ మంచి చర్చకు తెరలేపారని అభినందించారు. తాను కూడా గత పాలకమండలిలో పనిచేశానని ఏడాదికి ఒక కౌన్సిలర్‌కు రూ.50వేలు, రూ.లక్ష అభివృద్ధి పనులకు కేటాయించేవారన్నారు. కానీ ప్రస్తుత పాలకమండలిలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. గత నాలుగున్నరేళ్లలో ప్రొద్దుటూరు అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేశానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కూరగాయల మార్కెట్ నిర్మాణం, పెన్నానదిపై హైలెవెల్ వంతెన, వైఎస్సార్ ఇంజనీరింగ్‌కాలేజి భవనాలు, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం, ఐదు ప్రధాన కాలువల ఆధునీకరణ పనులు, తాగునీటి కొత్తపైపులైన్ ఏర్పాటు, జిల్లా ఆస్పత్రి అభివృద్ధి, ఎస్‌సీఎస్‌ఆర్ కళాశాల అభివృద్ధి లాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని వివరించారు. 2024 ఎన్నికలకు సర్వం సిద్ధంగా ఉన్నామని వైఎస్సార్‌సీపీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

శ్రేణులు తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకునేందుకు ఉరకలెత్తే ఉత్సాహంతో ఉన్నారని తెలిపారు.

అభివృద్ధి పనులు వేగవంతం

మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకే కృషి చేస్తున్నామని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీలో కొద్ది మందికి మాత్రమే కాంట్రాక్టు పనులు దక్కుతున్నాయన్న ప్రచారాన్ని ఖండించారు. ప్రతి వార్డులో అభివృద్ధి పనులపై కౌన్సిలర్‌తో చర్చించి కాంట్రాక్టర్లు పనిచేస్తున్నారని తెలిపారు. సీనియర్ కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి గత పాలకమండలిలో పనిచేసిన తమ అనుభవాలను వివరించారు. అజెండాలోని 26 అంశాలను, టేబుల్ అజెండాలో పొందుపరిచిన 16 అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ ఇంజనీర్ సాయికృష్ణ, డీఈలు దస్తగిరి, వెంకటరమణ, ప్రభాకర్, ఏఈలు, పాల్గొన్నారు.

దేశంలోనే అత్యుత్తమ కార్యక్రమం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశంలోనే అత్యుత్తమమైందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. పట్టణంలోని వైఎంఆర్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే రాచమల్లు పర్యవేక్షించారు. వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న అన్ని విభాగాలకు వెళ్లి అక్కడి వైద్యులు, పేషెంట్లతో మాట్లాడారు. ల్యాబ్‌ను పరిశీలించి ఎన్ని రకాల పరీక్షలు చేస్తున్నారని తెలుసుకున్నారు. ప్రభుత్వం అందచేసిన కంటి అద్దాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి డాక్టర్ మహాలక్ష్మి బీపీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని గొప్ప కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ చేస్తున్నారని చెప్పారు. సుమారు 650 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ రామమోహన్‌నాయక్ ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, ద్వార్శల భారతి, పందింటి సరోజమ్మ, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ కాకర్ల నాగేశ్వరరెడ్డి, బొల్లవరం వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గోనా ప్రభాకర్‌రెడ్డి, కృష్ణార్జునరెడ్డి, ప్రోగ్రాం నోడల్ అధికారి డాక్టర్ శశిభూషణ్, ప్రత్యేక వైద్యులు షనాయ్, సాయిచంద్ర, మహాలక్ష్మి, హిమబిందు, మార్టిన్, అప్తాల్మిక్ ఆఫీసర్ రఘురామిరెడ్డి పాల్గొన్నారు.



బీపీ పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

రూరల్ పరిధిలో..

రూరల్ పరిధిలోని చౌటపల్లె సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఎంపీపీ సానబోయినశేఖర్ పర్యవేక్షించారు. 295 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు దివ్యకృష్ణ, విష్ణుప్రసాద్, ఇలియారాణి వైద్య చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జేష్టాది శారద, సర్పంచ్ లక్ష్మీసునీత, సీడీపీఓ అరుణకుమారి, మండల స్పెషల్ ఆఫీసర్ వై సురేష్‌రెడ్డి, తహశీల్దార్ నజీర్‌అహ్మద్, ఎంపీడీఓ కుళ్లాయమ్మ, కామనూరు వైద్యాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్య సేవలు

రాజుపాళెం : గ్రామాల్లోని ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం చాలా సంతోషించదగ్గ విషయమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి అన్నారు. మండలంలోని అర్కటవేముల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే రాచమల్లు అక్కడకు రాగానే ఎంపీటీసీ సభ్యుడు శివనాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు రమణారెడ్డి, నాయకులు పూలమాల వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ గ్రామంలో 920 గడపలు ఉంటే అందులో 620 ఇళ్లకు టోకన్లు ఇచ్చారని, మిగతా 300 గడపల్లోని వారికి ఏవ్యాధులు లేక పోవడంతో టోకన్లు ఇవ్వలేదని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు అంజనీకుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాజారాంరెడ్డి, వెంకటరెడ్డి, సచివాలయాల కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శ్రీనివాసులు, సుబ్బారాయుడు, మండల ప్రత్యేకాధికారి రాఘవేంద్ర కుమార్, ఎంపీడీఓ సయ్యదున్నీసా, తహసీల్దార్ ఇందిరా రాణి, వైద్యులు మంజుల, నిఖిత పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ నిరసన

పోరుమామిళ్ల : జీపీఎస్ వద్దు ఓపీఎస్ ఇవ్వాలని శనివారం ఏపీటీఎఫ్(257) ఆధ్వర్యంలో పోరుమామిళ్లలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బాస్కర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సురేంద్రనాధరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలు చేయాలని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వ కృషి చేయాలని కోరారు. ఆందోళనలో ఉపాధ్యాయ నాయకులు రవి, సత్తార్, శ్రీనివాసుల రెడ్డి, వెంకట్రామిరెడ్డి, నరసింహారెడ్డి, భూపాల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, సుబ్బయ్య, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

3న 'జగనన్న ఆరోగ్య సురక్ష'

చాపాడు : బద్రిపల్లెలోని ప్రభుత్వ పాఠశాల వద్ద 3న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీధర్‌నాయుడు తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద శిబిరం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.

ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటే లక్ష్యం

చెన్నూరు : బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. కనపర్తి గ్రామపంచాయతీ పరిధిలోని కైలాసగిరి యానాది ఎస్టీ కాలనీలో నూతన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన విద్యాశాఖ అధికారులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు.

ప్రతి గ్రామంలో గుడి బడి ఉన్నప్పుడే ఆ గ్రామం పురోగతి చెందుతుందని ప్రతి విద్యార్థికి అక్షర జ్ఞానం ముఖ్యమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. అమ్మఒడి, బడిలో చేరిన మొదటి రోజే విద్యార్థులకు బుక్స్, బ్యాగు, బెల్టు, అలాగే జగనన్న గోరుముద్ద ద్వారా మంచి పోషకలతో కూడిన మెనూ అమలు చేస్తున్నారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో విద్యార్థులకు అందుబాటులో పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కైలాసగిరి కోనలో 23 మంది డ్రాప్ అవుట్స్ పిల్లలను గుర్తించామన్నారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు చీర్ల సురేష్‌యాదవ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జి ఎస్ భాస్కర్‌రెడ్డి, నాయకులు పల్లె కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, స్థానిక మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

జగనన్న ప్రభుత్వంలో ఇంటి వద్దకే వైద్యసేవలు

మైదుకూరు : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలను తీసుకువచ్చారని, అదే కోవలో ఇప్పుడు వైద్య సేవలను కూడా ప్రజల వద్దకే తెచ్చారని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. మైదుకూరు పట్టణంలో శనివారం జగనన్న ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష కింద సీహెచ్‌ఓలు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు గత కొద్ది రోజులుగా ఇంటింటికి తిరిగి సర్వే చేశారన్నారు. పట్టణంలోని శెట్టివారిపల్లె, విజయనగర్ కాలనీ, జోసెఫ్ పేట, వాసవి నగర్ సచివాలయాల పరిధిలోని ప్రజలకు వైద్య చికిత్సలు నిర్వస్తున్నారని తెలిపారు. 950 మందికి టోకెన్లు ఇచ్చారన్నారు. అనంతరం వైద్య పరీక్షలు, చికిత్సలు, మందుల పంపిణీ తదితర విభాగాలను పరిశీలించారు. అనంతరం బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలను చేయించుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కేపీ లింగన్న, కౌన్సిలర్ వెంకటసుబ్బన్న, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ట్రాక్టర్ గౌస్, కూశెట్టి రాయుడు, భరత్ కుమార్‌రెడ్డి, మేనేజర్ పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపేటలో..

ఖాజీపేట : మండలంలోని బి.కొత్తపల్లెలో శనివారం జగనన్న సురక్షా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. జగనన్న సురక్షా కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అత్యవసరం అయితే కార్పొరేట్ ఆసుపత్రికి తీసుకుపోయి చికిత్స చేయించాలన్నారు. ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు



మైదకూరు : వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

రాఘవరెడ్డి, బి.కొత్తపల్లె సర్పంచ్ గంగిరెడ్డి సుబ్బమ్మ, మండల ప్రత్యేక అధికారి సుబ్బారావు, నాగిరెడ్డి, మండల అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చాపాడులో..

చాపాడు : ఎస్.ఓబాయపల్లెలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు తెలిదేల లక్షుమయ్య పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 18వ తేదీ వరకు మండలంలోని 14 గ్రామ సచివాలయాల పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తారన్నారు. ప్రజల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 315 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందజేసే పోషకారంపై అంగన్‌వాడీ వర్కర్లు స్టాల్స్‌ను ఏర్పాటు చేయడంతో వారిని ఎంపీపీ అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దారు సుభానీ, ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు, సర్పంచ్ అంజనమ్మ, వైద్యులు శ్రీవాణి, కావ్యమాధురి, ఆప్తాలమిక్ ఆఫీసర్ తేజ, సీహెచ్‌ఓ మహాదేవయ్య, ఆరోగ్య విస్తరణాధికారి రాఘవయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠంలో..

బ్రహ్మంగారిమఠం : మండలంలోని గొడ్లవీడు పంచాయతీ పీసీపల్లె ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం ఎర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షుడు సి వీరనారాయణరెడ్డి ప్రారంభించి మట్లాడారు. ప్రతి గ్రామంలో ఇప్పటికే వలంటీర్లు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి రోగులను గుర్తించారు. వారికి మంచి వైద్యం అందించేందుకు ఈ జనన్న ఆరోగ్య సురక్ష ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జెడ్పీటీసీ ఎం రామగోవింద రెడ్డి, సర్పంచ్ చెన్నకృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి నరసింహరెడ్డి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, తహసీల్దార్ సువర్ణాదేవి, సింగల్‌విండో అధ్యక్షుడు నేలటూరు సుబ్బారెడ్డి, వైద్య అధికారి చెన్నకేశవ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దువ్వూరులో..

దువ్వూరు : మండలంలోని ఇడమడక గ్రామంలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి నాణ్యమైన మందులు ఇవ్వాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ కృష్ణయ్య, సచివాలయాల కన్వీనర్ ఇరగం శంకర్‌రెడ్డి, వైద్యులు సురేష్‌బాబు, రోహిణి, నిరంజన్‌రెడ్డి, సుబ్బరాయుడు, తహసీల్దార్ రమకుమారి, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.